

19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,3 జనవరి 2026

8 పేజీలు


## జిల్లాలో జీరో శాతం
# మాతా,శిశు మరణాలు నమోదుకావాలి

వైద్యులు, సిబ్బంది అప్రమత్తతతో సేవలు అందించాలి
- డెలివరీ సమయంలో తల్లి గాని శిశువు గాని మరణిస్తే
ఆ కుటుంబం ఎంత కలత చెందుతారో ఆలోచన చెయ్యాలి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో మాతృ, శిశు మరణాలుపై సంబంధిత కమిటీ సభ్యులు, బాధిత కుటుంబాలు సమక్షంలో వైద్యాధికారు లు, సిబ్బందితోకలసి జిల్లాలో జూలై టు సెప్టెం బరు మూడునెలలు కాలంలో మాత ృమరణాలు 1, శిశు మరణాలు 47 కేసులు వారీగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సుదీర్గంగా సమీక్షించారు.ఈ సందర్బంగా జిల్లాకలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మాతృ,శిశు మరణాలుజరగకూడదనే లక్ష్యంతో పనిచెయ్యాలని ఆదేశించినను, ప్రతినెల మరణాలు నమోదు కావడంపై ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి మహిళ మూలస్తంభం అని, ఆమె చనిపోతే కుటుంబం మొత్తం చిన్నాభిన్నం

- తరువాయి 2లో..

## కొయ్యలగూడెంలో
# డిగ్రీ కళాశాల ఎప్పుడు..?

- సీఎం చంద్రబాబు హామీకి 11 ఏళ్లు



**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** ఏజెన్సీకి ముఖద్వారంగాను, 1952 నుంచి1985వరకూబ్లాక్,పంచాయతీ సమితిల లోని 29 గ్రామపంచాయతీల పరిధిలోని 56 గ్రామాలకు కేంద్రంగాను విరాజిల్లిన కొయ్యలగూడెం కొన్నేళ్ళుగా పాలకులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శంగా నిలిచింది. పోలవరం నియోజకవర్గం ఉన్నత విద్య, వైద్య సౌకర్యాల రంగాలలో వెనుకబడి ఉంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ఇంకెన్నాళ్లకు జరుగుతుందని ఎదురుచూస్తున్నారు నియోజకవర్గ ప్రజలు. 2014 జూలై 17న కొయ్యలగూడెం వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు ఇక్కడి ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు, ప్రజలు బహిరంగసభలో డిగ్రీ కళాశాల, సామాజిక ఆరోగ్య కేంద్రం, ఫైర్ స్టేషన్, పోలీస్ స్టేషన్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ మంజూరు చేయాలని విన్నవించారు. ఈ నాలుగు ఏర్పాటు చేస్తామని సీఎం ఆనాటి బహిరంగ సభలో హామీ ఇచ్చారు. ఈ హామీకి 11 ఏళ్లు గడిచినా, ఏ ఒక్కటీ ప్రారంభం కాకపోవడం విడ్డూరం. కొయ్యలగూడెంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సంబంధించి సీఎం హామీ మేరకు 2015 జూన్ 20న రాష్ట్ర కాలేజీయేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కార్యాలయం నుంచి రాజమండ్రిలోని ఆశాఖ ఆర్.జే.డి.కి మోమో నెం.50/డీడీసీ-సీఎస్ 2015 జారీ అయ్యింది.డిగ్రీకళాశాల ఏర్పాటుకు

- తరువాయి 2లో..


## సత్యదేవుని సాక్షిగా
# 'దాన' దోపిడీ బట్టబయలు

### సూర్య అస్త్రానికి కుప్పకూలిన అవినీతి సామ్రాజ్యం !



#### మంత్రి నిమ్మల ఆవేదన..

"పేద ప్రజలకు ఆధ్యాత్మిక ఫలాలు అందించాలని నేను కోటి ఆశలతో 3,000 సామూహిక ఉచిత సత్యనారాయణ స్వామి వ్రతాలను ఏర్పాటు చేస్తే.. భక్తులను మోసం చేసి డబ్బులు గుంజుతారా? ఇది క్షమించరాని అపరాధం. నా ప్రజల క్షేమం కోసం నేను తలపెట్టిన యజ్ఞాన్ని, వీరు ధనయజ్ఞంగా మార్చడం అత్యంత బాధాకరం."




- మంత్రి నిమ్మల పాలకొల్లు వ్రతాల సంకల్పానికి... వ్రత కధకుడు గురుమూర్తి బృందం తూట్లు..
- వైరల్ వీడియోతో వణికిన దేవాదాయ శాఖ పరువు.. రంగంలోకి ప్రభుత్వ పెద్దలు
- మంత్రి నిమ్మల 'క్రిమినల్' వేట ప్రారంభం.. భక్తుల మనోభావాలతో చెలగాటమాడితే జైలుశిక్షే
- పాలకొల్లులో అక్రమ రూ.15లక్షల వసూళ్లుపై ఉక్కుపాదం.. క్రిమినల్ కేసులకి రంగం సిద్ధం!
- కమీషనర్‌ను కలిసిన సస్పెండ్ అయిన పురోహితులు
- ఈ విషయంపై త్వరలో కోర్టుకు ధార్మిక సంఘాలు







- మిగతా 2 లో..

### భక్తుల హెచ్చరిక..

"ఇటువంటి సంఘటనలు మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలంటే.. వ్రత పురోహితులపై కేవలం విచారణలు, సస్పెన్షన్లు సరిపోవు. కఠినమైన క్రిమినల్ శిక్షలు పడాల్సిందే! దేవుడి సన్నిధిలో దోపిడీ చేసే ఇటువంటి ముఠాలను జైలుకు పంపినప్పుడే సామాన్య భక్తులకు వ్యవస్థపై నమ్మకం కలుగుతుంది."

ఏలూరు,ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో









# సత్యదేవుని సాక్షిగా 'దాన' దోపిడీ బట్టబయలు

**ఏలూరు,ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** పేద ప్రజలకు ఆధ్యాత్మిక ఫలాలు అందించాలని నేను కోటి ఆశలతో 3వేలు సామూహిక ఉచిత సత్యనారాయణ స్వామి వ్రతాలను ఏర్పాటు చేస్తే.. భక్తులను మోసం చేసి డబ్బులు గుంజుతారా ? ఇది క్షమించరాని అపరాధం. నా ప్రజల క్షేమం కోసం నేను తలపెట్టిన యజ్ఞాన్ని, వీరు ధనయజ్ఞంగా మార్చడం అత్యంత బాధాకరం." అనిమత్తే నిమ్మల రామానాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు మళ్లీ మళ్లీ పునరావ ృతం కాకుండా ఉండాలంటే. వ్రత పురోహితులపై కేవలం విచారణలు, సస్పెన్షన్లు సరిపోవు. కఠినమైన క్రిమినల్ శిక్షలు పడాల్సిందే ! దేవుడి సన్నిధిలో దోపిడీ చేసే ఇటువంటి ముఠాలను జైలుకు పంపినప్పుడే సామాన్య భక్తులకు వ్యవస్థపై నమ్మకం కలుగుతుంది.' సాక్షాత్తు ఆ సత్యదేవుని వ్రతాన్ని వ్యాపారంగా మార్చి, అమాయక భక్తుల భయాన్ని ఆసరాగా చేసుకుని సుమారు రూ. 15 లక్షలు దిగమింగిన అన్నవరం పురోహితుల బాగోతాన్ని 'సూర్య' దినపత్రిక ఆధారాలతో సహా బట్టబయలు చేసింది. పాలకొల్లు నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం, వేల రూపాయలు ఖర్చు చేసి అన్నవరం వెళ్లలేని పేదల కోసం మంత్రి నిమ్మల రామానాయుడు అత్యంత భక్తితో తలపెట్టిన 3వేల సామూహిక వ్రతాల వేదికపై, మైకు పట్టుకుని మరీ భక్తులను బెదిరించి కథకుడు గురుమూర్తి వసూళ్లకు పాల్పడిన తీరు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం స ృష్టిస్తోంది.

– రాష్ట్రాన్ని కుదిపేసిన వైరల్ వీడియో –

ఆధ్యాత్మిక ముసుగులో సాగుతున్న ఈ దోపిడీని 'సూర్య' వీధిన పెట్టింది. వ్రతం ముగింపులో కథకుడు మల్లాది గురుమూర్తి మైకులో.. "డబ్బులు ఇవ్వకపోతే వ్రత ఫలితం దక్కదు.. నవగ్రహ శాంతి జరగదు" అంటూ భక్తులను భయపెట్టిన ద ృశ్యాలు సోషల్ మీడియాలో దావాగ్నంలా వ్యాపించాయి. భక్తి ఉండాల్సిన చోట భయం పెట్టి, అందినకాడికి దండుకున్న ఈ 'దాన' దందాపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.

– మంత్రి నిమ్మల ఆదేశాలతో 'క్రిమినల్' వేట ప్రారంభమైంది –

నిజాయితీకి నిలువుటద్దం వంటి రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం శాఖాపరమైన చర్యలతో సరిపెట్టకుండా,భక్తుల నమ్మకాన్ని వంచించిన మల్లాది గురుమూర్తి బృందంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి అనుచరులు అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. దీంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లుపరిగెడుతున్నాయి.

– సంచలన నిర్ణయాలు – భక్తుల విజయం ! –

'సూర్య' కథనం ప్రభుత్వ పెద్దలకు చేరడం వారి ఆదేశాలతో దేవాదాయ శాఖ కమిషనర్ల ద ృష్టికి వెళ్లడంతో మెరుపు వేగంతో చర్యలు ప్రారంభమయ్యాయి.తక్షణ సస్పెన్షన్ మల్లాది గురుమూర్తి సహా ఆరుగురు పురోహితులను వెంటనే విధుల్లోంచి తొలగించారు. శాశ్వత బహిష్కరణ గతంలోనూ ఇలాంటి వసూళ్ల పర్వంలో అనేక మార్లు సస్పెన్షన్ ఆరోపణలున్న గురుమూర్తిని శాశ్వతంగా దేవాలయ సేవల నుండి దూరం చేసేందుకు ప్రక్రియ మొదలైంది. రికవరీకోసం ముమ్మర దర్యాప్తు భక్తుల నుంచి వసూలు చేసిన రూ. 15 లక్షలను రికవరీ చేసేందుకు దర్యాప్తు ముమ్మరం చేశారు.

సామాన్యుడి గొంతుకగా నిలిచిన 'సూర్య' పత్రికకు, ప్రజల పక్షాన నిలిచిన మంత్రి నిమ్మల రామానాయుడు గారికి భక్తులు నీరాజనాలు అర్పిస్తున్నారు.దేవాలయాల పవిత్రతను కాపాడటంలో ప్రభుత్వం చూపిన ఈ వేగం ఆధ్యాత్మిక రంగంలో ఒక చారిత్రాత్మక విజయంగా నిలిచింది.

# ఖాకీ చొక్కాలో కమ్మని మమకారం



**– వృద్ధులతో సీఐ సునీల్ కుమార్ నూతన సంవత్సర వేడుకలు!**

**కాకినాడ, మేజర్ న్యూస్ క్రైమ్ :** చట్టాన్ని అమలు చేయడంలో కఠినత్వం.. సమాజానికి భరోసా ఇవ్వడంలో కోమలత్వం.. ఈ రెండింటి కలయికే కాకినాడ పోర్టు సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్. సాధారణంగా పోలీసులు అంటే లాఠీలు, కేసులు, కట్టుదిట్టమైన భద్రత మాత్రమే గుర్తొస్తాయి. కానీ, నూతన సంవత్సరం 2026 వేళ ఆయన తనలోని మానవీయ కోణాన్ని ఆవిష్కరించి అందరినీ ఆశ్చర్యపరిచారు.

**అవ్వల నవ్వుల్లో కొత్త వెలుగులు :**

నూతన సంవత్సర సంబరాలను ఆర్భాటాలకు లోనుకాకుండా, ఆదరణ కరువైన మాతృమూర్తుల మధ్య నిర్వహించి సీఐ సునీల్ కుమార్ బృందం ఆదర్శంగా నిలిచింది. స్వయంగా అమ్మల దగ్గరకు వెళ్లి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, "నేనున్నాను" అనే భరోసా కల్పించారు. కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేయడమే కాకుండా, వారి ఆశీస్సులు తీసుకోవడం అక్కడి వారిని భావోద్వేగానికి గురిచేసింది.

**శాంతి భద్రతలే కాదు..**

**సామాజిక బాధ్యత కూడా :**

దొంగల పట్ల సింహంలా గర్జించే ఖాకీ విభాగం, వృద్ధుల పట్ల మనవడిలా మారి చేసిన ఈ సేవ ప్రతి ఒక్కరి మనసు గెలుచుకుంది. "సమాజంలో స్వేచ్ఛాయుతమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు, వృద్ధులకు రక్షణగా నిలవడమే మా లక్ష్యం" అని సీఐ సునీల్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అధికారులు మరియు యువత కూడా ఇదే స్ఫూర్తితో వృద్ధులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.కాకినాడ పోర్టు పోలీసుల ఈ వినూత్న కార్యక్రమం ఇప్పుడు నగరంలో హాట్ టాపిక్‌గా మారింది. పోలీసులంటే భయం కాదు, భరోసా అని మరోసారి నిరూపించారు సునీల్ కుమార్ అండ్ టీం.

# కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు

**– ఆత్రేయపురం కుమ్మరిగూడేనికి చెందిన 50 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరిక**

**– కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలు ప్రజలకు మేలు జరుగుతుందని అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళులా సాగుతున్న కూటమిపాలన వైపు ప్రజలంతా ఆకర్షితులవుతున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు ఆయన. వాడపల్లి దేవస్థానం పాలకమండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు నేతృత్వంలో ఆత్రేయపురం కుమ్మరి గూడెనికి చెందిన 50 శాలివాహన కుటుంబాలు శుక్రవారం వైసీపీని వీడి ఎమ్మెల్యే బండారు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఎమ్మెల్యే వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. తెలుగుదేశం కుటుంబంలోకి స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నిలబెట్టిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,ముళ్ళపూడి భాస్కరరావు, కుసంపూడి రామకృష్ణరాజు, జుజ్జవరపు హరిబాబు, నరాల శెట్టి వెంకన్న, ముదునూరి సురేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో జీరో శాతం

## మాతా, శిశు మరణాలు నమోదుకావాలి

మొదటిపేజి తరువాయి

అవుతుందని అన్నారు. పిల్లలకు విద్యకు దూరం కావడం తదితర ఎన్నో సమస్యలు తలెత్తుతాయని అన్నారు.జిల్లాలో మాతృ, శిశు మరణాలు జీరోశాతం ఉండేలాగా కృషిచెయ్యాలని అన్నారు. బాధిత కుటుంబ సభ్యులతో కూడా స్వయంగా మాట్లాడి వివరాలను తెలుసుకున్నామని అన్నారు. కొన్ని కేసులలో ప్రైవేటు హాస్పిటల్స్ గర్భిణీకి ప్రసూతి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలలో నిర్లక్ష్యం చేయవద్దని, ప్రతి కేసును చాలెంజీగా తీసుకుని తల్లి,బిడ్డ క్షేమంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సాధారణ ప్రెగ్నెన్సీ కేసును ఎలా ట్రీటు చెయ్యాలి,హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసును ఏ విధంగా ట్రీటు చెయ్యాలి అనే వ్యత్యాసాన్ని పూర్తిగా కేసును స్టడీ చేసుకున్న తర్వాతనే వైద్యాన్ని అందించాలని సూచించారు. వారికి అనుకూల ంగా లేని కేసులను వేరే హాస్పిటల్స్‌కు సకాలంలో రిఫర్ చెయ్యాలని సూచిం చారు. పిల్లలు పుట్టినప్పుడు తల్లి పాలు ఇచ్చేవిధానం, ఆరోగ్య గుణాలుపై తదితర విషయాలను బాలింతలకు అవగాహన కల్పించాలని జిల్లా ఐసిడియస్ పిడిని జిల్లా కలెక్టరు ఆదేశించారు. జిల్లా ప్రధాన హాస్పిటల్‌లో పుట్టిన శిశువులకు తగు జాగ్రత్తలు, వైద్యసేవలు అందించుటకు కావలసిన అధునాతన పూర్తిస్థాయిలో ఎక్యూప్మేంటు కావలసినవి నివేదిక ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని జిల్లా కలెక్టరు ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె. అమృతం, డిసిహెచ్ ఎస్ డా. బి.పాల్ సతీష్ కుమార్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.యు. శోభ, ఐసిడిఎస్ పిడి పి.శారద, వైద్య నిపుణులు డా.లావణ్య, డా.సుజాత, డా.కళ్యాణ్, డా.అచ్యుతరామయ్య, డా.సుధాకర్, ప్రభుత్వ, ప్రవేటు వైద్యులు, కమిటీ సభ్యులు, డిపిహెచ్ యన్ వో బి.జ్యోతి, ఏయన్ యంలు, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, ఆయా కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యలగూడెంలో డిగ్రీ కళాశాల ఎప్పుడు..?

మొదటిపేజి తరువాయి

ఫీజుబులిటీ నివేదిక పంపాలని ఉన్నత విద్యాశాఖ కమిషనర్ కోరారు. దీనిపై 2015 ఆగస్టు 5న అధికారులు కొయ్యలగూడెం వచ్చి, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. 5 సం.రాల్లో కళాశాలకు అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేసి ఇవ్వగలమని నాటి తాహశీల్దార్ ఆర్.జె.డి.కి చెప్పారు. ప్రభుత్వ స్థలం సమకూరేవరకూ కొయ్యలగూడెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షిఫ్ట పద్ధతిలో ఉదయం జూనియర్ కళాశాల తరగ తులు, మధ్యాహ్నం డిగ్రీ తరగతులు నిర్వహించడానికి తగినన్ని వనరులు జూనియర్ కళాశాలలో ఉన్నందున తరువాతి విద్యా సంవత్సరం (2016) నుంచి డిగ్రీ తరగతులు నిర్వహిం చుకోవ చ్చని అందరూ సూచించారు.సుమారు 500 మంది వరకూ విద్యార్థులు ఈ మండల గ్రామాల్లో డిగ్రీ చదివేవారు ఉంటారని, వారందరి కోసం కళాశాలను ప్రారంభించాలని ప్రజా ప్రతిని ధులు ఆర్.జె.డి.ని కోరారు. ఆ తరువాత 2015 సెప్టెంబరు 2న ఆర్.జె.డి. కొయ్యలగూడెం డిగ్రీ కళాశాల ఏర్పాటుకు గల అవకాశాలను ఇక్కడ డిగ్రీ కళాశాల ఆవశ్యకతను వివరిస్తూ, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ కు ఫీజుబులిటీ లేఖను వ్రాసారు. ఆ తరువాత ఏమైందో తెలియదు కానీ, ఆ దస్త్రం మురిగిపో యింది.అప్పటి ప్రజా ప్రతినిధులు ఉద్దేశ్యపూర్వకంగానే కళాశాల ఏర్పాటుకు స్పందించలేదన్న విమర్శలు ప్రజలలో నాటుకుపో యింది. 2019 ఎన్నికల సమయంలో ఇక్కడికి ప్రచారానికి వచ్చిన జనసేన అధ్యక్షులు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు డిగ్రీ కళాశాల ఏర్పాటు గురించి ఇక్కడి విద్యార్థులు, కూటమి నాయకులు విన్నవించారు. దీంతో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక, గత ఏడాది ఆగస్టులో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు స్థల పరిశీలన కోసం ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. అధికారుల కమిటీ కొయ్యలగూడెంలోని స్థలాన్ని పరిశీలించి, ఎంపిక చేశారు. తరువాత ఏమైందో కానీ, సంవత్సరం నుంచి కళాశాల గురించి ఎవరూ ప్రస్తావించడం లేదు. గత మార్చిలో స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు డిగ్రీ కళాశాల త్వరలో ఏర్పాటవుతుందని ప్రకటిం చారు. కానీ బీరాలు పలికిన నాయకులు ఇప్పుడు ఆ ప్రస్తావన రాగానే మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు.ఇన్ని అనుకూ లతలు ఉన్నా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రత్యేకంగా కేటాయించిన స్థలంలోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామంటూ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం సాకులు చెబుతూ డిగ్రీ కళాశాల మంజూరుకు జాప్యం చేస్తుందని ఈ ప్రాంత ప్రజలు విమర్శిస్తున్నారు.మళ్ళీ ఎన్నికల వరకూ ఈ అంశం సాగదీస్తారంటూ బహిరంగంగా ప్రజలు చర్చించుకుం టున్నారు. పాలకులు, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో ఆలోచించి, సానుకూలంగా స్పందించి 2026 విద్యాసంవత్సరం ప్రారంభంలోగా డిగ్రీ కళాశాల మంజూరుకు మోక్షం కలిగించాలని, ప్రజలు, విద్యార్థులు కోరుతున్నారు.


# ఏలూరులో 50 డివిజన్లలో పోటీ చేయడానికి జనసైనికులు సిద్ధంగా ఉండాలి

**– జనసేన నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పల నాయుడు**



**విజయవాడ/ఏలూరు,మేజర్ న్యూస్ :** రాబోయే స్థానిక ఎన్నికల్లో ఏలూరు నియోజకవర్గం లో ఉన్న 50 డివిజన్ల నుండి అభ్యర్థులు పోటీకి సిద్ధంగా ఉండాలని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలకు ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు పిలుపునిచ్చారు. విజయవాడ ఆర్టీసీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2026 కొత్త సంవత్సరంలో ఏలూరులో జనసేన పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ 50 డివిజన్లోను మన పార్టీని బలంగా, నిర్మాణాత్మకం గా బలపరుస్తూ ఈ సంవత్సరంలో జరిగేటువంటి కార్పొరేషన్ ఎన్నికల్లో 50 డివిజన్లోను జనసేన అభ్యర్థులను పెట్టుకుని పోటీ చేసే స్థాయి వరకు,ప్రతి డివిజన్లో అభ్యర్థులు ఉండే విధంగా ఆ వైపుగా మన పార్టీని బలోపేతం చేయాలని రెడ్డి అప్పల నాయుడు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఏలూరు జనసేన టౌన్ పార్టీ కార్యకర్తలని, జనసైనికులను,వీర మహిళలను,పార్టీ సానుభూతిపరులను, మెగా అభిమానులు అందర్నీ కూడా పార్టీ గెలుపునకు కృషి చేయాలని అన్నారు.ఈ కొత్త సంవత్సరంలో అందరం కూడా క్రమశిక్షణతో కార్యాచరణ తీసుకురావాల్సిందిగా ఈ వీడియో ద్వారా మీరందరికి తెలియ జేస్తున్నామన్నారు.అందరూ పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కూటమి నిబద్ధతకు లోబడి మనమందరం కూడా పనిచేసి రానున్నటువంటి కార్పొరేషన్ ఎలక్షన్ లో గణనీయమైన విజయాన్ని సాధిస్తామని,పవన్ కళ్యాణ్ ఆశయాలను,శ్రద్ధతో ప్రజల్లోకి తీసుకువెళ్లి పని చేసేయాలని అందరికీ విజ్ఞప్తి చేశారు.

## ఇంటర్నేషనల్ క్లాసికల్ చెస్ రేటింగ్ ప్లేయర్ ఆశ్లేష



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ఇంటర్నేషనల్ ఓపెన్ ఫిడే రేటింగ్ చెస్ట్ టోర్నమెంట్ 2025లో సుమారు 60 మంది ప్లేయర్లు పాల్గొనగా జంగారెడ్డిగూడెం దివ్యాన్ మాస్టర్ చెస్ అకాడమీకి చెందిన చెస్ ప్లేయర్ పసుపులేటి దోలా నాగసాయి ఆశ్లేష 1503 క్లాసికల్ రేటింగ్ సాధించి, ఇంటర్నేషనల్ క్లాసికల్ చెస్ రేటింగ్ ప్లేయర్ అయ్యారు. ప్లేయర్ ఆశ్లేష ను శుక్రవారం కోచ్,డైరెక్టర్ లక్ష్మీ సరళా మాధవి,అయినపర్తి చంద్రశేఖర్ మాస్టారు,తల్లిదండ్రులు, ప్లేయర్లు అభినందించారు.

## రోడ్డు ప్రమాదాలను తగ్గించాల్సిన బాధ్యత అందరిపై ఉంది



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాలను తగ్గించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని జంగారెడ్డిగూడెం ఇంచార్జ్ ఆర్టీవో ఎస్.రంగనాయకులు తెలిపారు. స్థానిక ఆర్టీసీ డిపోలో శుక్రవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు ప్రారంభోత్సవ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ గంగాధర్ రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథి ఆర్టీవో రంగనాయకులు మాట్లాడుతూ రోడ్డు భద్రతను గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిపో డ్రైవర్లు, కండక్టర్లు,గ్యారేజ్ సిబ్బంది, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో న్యూమిస్మాటిక్స్ అంశంపై ప్రదర్శన



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** ఛత్రపతి శివాజీ త్రి శత జయంతి కళాశాలలో ఆర్థిక శాస్త్ర విభాగంలో న్యూమిస్మాటిక్స్ అనే అంశంపై ప్రదర్శన నిర్వహించారు. పురాతన నాణాలు రూపాయి నోట్లను సేకరించడాన్ని హాబీగా కలిగి ఉండడాన్ని న్యూమిస్మాటిక్స్ అని అంటారు.జనరల్ నాలెడ్జి లో భాగంగా పోటీ పరీక్షలకు సహాయ పడేలా వివిధ దేశాల కరెన్సీ నోట్లు,నాణాలను ఆర్థిక శాస్త్ర విభాగపు విద్యార్థులు ప్రదర్శించారు.భారతీయ రిజర్వు బ్యాంకు వారి వెబ్సైటు లలో దొంగ నోట్లను ఎలా గుర్తిస్తారో తెలియ జేసే పోస్టర్లను ప్రదర్శించారు.ఈ ప్రదర్శనను కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ప్రసాద్ బాబు ప్రారంభించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభ ఇలాంటి సందరాలేలో బయటకు వస్తుందని నాణాలను ప్రదర్శించడం తోపాటు అనేక దేశాల కరెన్సీ పేర్లను చక్కగా వివరించారని ఇవి అన్నారు. కళాశాల ఆర్థిక శాస్త్ర విభాగం నుండి అధ్యాపకులు బి.శ్రీనివాసరావు,వి.హనుమంతరావు కో-ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో అన్ని తరగతుల విద్యార్థులు,టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు



**పోడూరు మేజర్ న్యూస్:** సంక్రాంతి పండగ సందర్భంగా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ అన్నారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కొమ్ముచిక్కాలలో శుక్రవారం కోడిపందాలవల్ల ప్రజలకు ఇబ్బందులు పడకుండా ఆయన పోలీస్ సిబ్బంది తో కలిసి ప్రజలను చైతన్య పరుచుటకు గ్రామ సభ ఏర్పాటు చేసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఎస్ ఫాజిల్ మాట్లాడుతూ సంక్రాంతి పండగ రోజులలో సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడి పందేలు,పేకాట, గుండాట, చెక్క బొమ్మ లాంటి ఆటలపై డబ్బు పెట్టి ఆడడం ప్రజల జీవితాలను నాశనం చేస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎలాంటి పరిస్థితులలో ఉపేక్షించేది లేదన్నారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిని, కోడి పందేల జూదరులను, కోడి కత్తుల తయారీదారులను, పేకాట శిబిరాల నిర్వాహకులపై ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు.ఎవరైనా కోడిపందాలు నిర్వహించినా, వారికి ఆశ్రమం కల్పించినా,కోడిపందెలకు స్థలంఇచ్చి ప్రోత్సాహించినా వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.యువత ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ముందు జాగ్రత్త తీసుకోవాలని కోరారు ఎక్కడైనా కోడి పందాలు,జూదం ఇతర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే సంబంధిత పోలీసు స్టేషన్లో లేదా డయల్ 100కు సమాచారం తెలియజేయాలని కోరారు.అనంతరం అక్కడ గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పోలీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.


## ది. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, ఏలూరు

ద్వారకా తిరుమల బ్రాంచి, టెంపుల్ రోడ్, ద్వారకా తిరుమల
ఫోన్ : 08829-271422, సెల్ : 9704678831

### బహిరంగ వేలం ప్రకటన

ది. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥ ద్వారకా తిరుమల బ్రాంచి, టెంపుల్ రోడ్, ద్వారకా తిరుమలలో ఈ దిగువ తెలిపిన బకాయిదారులు సదరు బ్యాంకులో పర్సనల్ ఋణములు తీసుకుని తిరిగి చెల్లించకపోవడం వలన బ్యాంకునకు తనఖా పెట్టిన స్థిరాస్తులను ఈ దిగువ తెలిపిన తేదీన సేల్ ఆఫీసరు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥ ద్వారకా తిరుమల బ్రాంచ్ వారిచే ఈ దిగువ తెలిపిన తేదీన బహిరంగముగా వేలము వేయబడును. కావున ఆసక్తి గలవారు వేలము పాటలో పాల్గొనవచ్చును. ఇతర వివరములకు బ్యాంకు పనిచేయు వేళలో బ్యాంకు మేనేజరు గారిని సంప్రదించవచ్చును.

| వ. నెం. | ఇ.వి.నెం. | అప్పుదారు పేరు తండ్రి పేరు | ఆస్తి ఉన్న గ్రామం | సర్వే నెం. | విస్తీర్ణము నెం. | సరిహద్దులు | చెల్లించవలసిన బకాయి | వేలం తేదీ | అప్పు నెం. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | 176/ 2021-22 | చిలుకూరి వెంకటేశ్వరరావు తండ్రి. వీరరాఘవయ్య హెచ్. లింగంపాలెం ద్వారకాతిరుమల (మం) | వేంపాడు, ద్వారకా తిరుమల మండలం | 67-8బి | య.0.05ట్లు లేదా 242 చ॥గ॥లు | తూర్పు: రోడ్డు భీమేశ్వరరావు స్థలం దక్షిణం: దుర్గామాణిక్యాల రావు స్థలం పడమర: అనె రాజకుమారి స్థలం ఉత్తరం: చింతమనేని సూర్యనారాయణ స్థలం | రూ.3,98,254/- +వడ్డీ +ఖర్చులు | 05-01-2026 ఉదయం 11 గం॥లకు ద్వారకా తిరుమల బ్రాంచ్ నందు | 70700 4112 979 |

స్థలం : ద్వారకాతిరుమల,
02-01-2026

సం/- బ్రాంచి మేనేజర్
ద్వారకా తిరుమల బ్రాంచ్
ద్వారకాతిరుమల

సం/- ఎం. దిలీప్
సేల్ ఆఫీసర్
జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి॥

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





**- శాసనసభ్యులు పితాని సత్యనారాయణ**

**పెనుగొండ,మేజర్ న్యూస్:** ప్రజాధనం వెచ్చించి సర్వే రాళ్ళమీద, పాస్ పుస్తకాల పైన ఫోటోలు వేసుకునే నీచ సంస్కృతి కూటమి పార్టీలది కాదని ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. పెనుగొండ మండలం పెనుగొండ గ్రామపంచాయితీ ఆవరణలో సర్పంచ్ నక్కా శ్యామలా సోనీ అధ్యక్షతన జరిగిన రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామలా సోనీ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.

గతంలో జగన్మోహన్ రెడ్డి హయాంలో గ్రామాల్లో రీ సర్వే చేపట్టి భూహక్కు పత్రాలు తప్పులుగా ముద్రించారన్నారు. సర్వే రాళ్లు,పాస్ పుస్తకాలపై జగన్ ఫోటోలను వేసుకుని భూములు లాక్కునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో రాజముద్రతో పాస్ పుస్తకాలు అందించడంపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ రైతులను లూటీ చేసే ప్రభుత్వం కాదని , రైతుల శ్రేయస్సు కోరి 48 గంటల్లో ధాన్యం డబ్బులు చెల్లించామని,ప్రతీ ఎకరాకు సాగునీరు అందిస్తామని ,ఎరువులపై అపోహలు నమ్మొద్దని ,మురుగు కాలువల ప్రక్షాళనకు కూటమి సర్కారు కట్టుబడి ఉందని,గత ప్రభుత్వ నిర్వాకాలను సరిచేసి ప్రతీ రైతుకు ప్రతీ గ్రామంలో రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వం. ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం మరచిపోదు అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శ్యామలా సోనీ శాస్త్రి,సొసైటీ అధ్యక్షులు నక్కా వేద వ్యాస శాస్త్రి,తహశీల్దార్ అనిత కుమారి,ఎండివో సూర్య నారాయణ మూర్తి,కూటమి పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రహదారి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్**బీ తాడేపల్లిగూడెం మండలం నవాబు పాలెం కొత్తూరు, జగన్నాథపురం, అప్పారావుపేట మీదుగా పట్టింపాలెం వరకు ఏర్పాటు చేయనున్న రహదారి పనులను తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాసు, కూటమి నాయకులు పరిశీలించారు. కోటి 72 లక్షల రూపాయల నిధులతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులను వినియోగిస్తూ రహదారి పనులు చేపట్టారు.

జరుగుతున్న రహదారి పనులను పరీక్షించి అధికారులకు కాంట్రాక్టర్లు కొత్తకు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అభివృద్ధికి సహకరించాలని సూచించారు

# ప్రభుత్వ పథకాల అమలులో ప.గో.జిల్లా మంచి ప్రగతి నమోదు

**- ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా రెవిన్యూ,ధాన్యం సేకరణ,యూరియా అంశాలపై రాష్ట్రంలో మొదటి స్థానం**

**- పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ నాగరాణి వెల్లడి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాత్రికేయుల సమావేశంలో పాల్గొని జిల్లా పురోభివృద్ధి, ఆర్థిక ప్రగతిని వివరించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాత్రికేయులతో మాట్లాడుతూ 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని అన్ని శాఖలు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు సాధించడం ద్వారా మంచి ప్రగతి నమోదు అయిందన్నారు. జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్య సాధనకు కష్టపడి పని చేశారన్నారు. మన జిల్లా వ్యవసాయ ఆధారితమైనదని, ఖరీఫ్ సీజన్లో రైతుల నుండి 4.33 లక్షల టన్నుల ధాన్యాన్ని 67 వేల మంది రైతుల నుండి సేకరించి 987 కోట్ల రూపాయలు 24 గంటల లోపుగా రైతుల ఖాతాలలోకి నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. రబి సీజన్లో 2.25 లక్షల ఎకరాల పంట సాగుకు అవసరమైన 38 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సిద్ధం చేయడం చేయడానికి అధికారులు అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. యూరియా కొరత లేదని, ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. 100 నిరుపేద మత్స్యకారులకు నూరు శాతం సబ్సిడీతో రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో పీఎం లంకలో బోట్ల నిర్మాణం జరుగుతోందని ఎంపిక చేసిన మత్స్యకారులకు అందించడం జరుగుతుంది అన్నారు. వినూత్నమైన ఆలోచనతో గుర్రపు డెక్క నుండి కంపోస్టు తయారు చేసేందుకు మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామన్నారు. జిల్లాలోని సిద్ధాపురం, కొలమూరు, గొల్లలకోడేరు, పాలకోడేరు, పెనుమదం, పోడూరు గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా 60 మెట్రిక్ టన్నుల ఎరువును ఉత్పత్తి చేసేలా ఆరు గుర్రపుడెక్క ఎరువుల తయారీ యూనిట్లను ఏర్పాటు చేయడమైనది. తాడేపల్లిగూడెంలో కోకో ఫామ్స్ ఉన్నాయని అక్కడ కోకో ఉత్పత్తుల ద్వారా మహిళా సంఘాల వారు చాక్లెట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం ద్వారా అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తున్నారన్నారు. ఉండి మండలం మహాదేవపట్నం, తాడేపల్లిగూడెంలో చాక్లెట్ ఫ్యాక్టరీలు పెట్టడం జరిగింది అన్నారు. జిల్లాలో 60 మంది మహిళా సంఘాలకు సముద్రపు నాచు తయారీలో శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు. జిల్లాలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణల తొలగింపు పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. భీమవరం పట్టణంలో రోడ్డు అంచుల ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న మన్నా రు. ప్రభుత్వ పథకాలు అమలుపై వివిధ అంశాలకు సంబంధించి ఐవీఆర్ ఎస్ ద్వారా సేకరించిన ప్రజాస్పందనలో రెవెన్యూ, ధాన్యం సేకరణ, యూరియా అంశాలలో ప్రజల సంతృప్తి స్థాయిలో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నామన్నారు. మిగిలిన అంశాలలో 2,3,4 స్థానాలలో ఉన్నామన్నారు. తణుకు ఏరియా ఆసుపత్రికి 2024- 25 సంవత్సరానికి రాష్ట్రస్థాయి కాయకల్ప అవార్డు లభించింది అన్నారు. పాలకొల్లు ఏరియా ఆసుపత్రిలో 5 పడకల డయాలసిస్ యూనిట్లు ప్రారంభించు కున్నామ న్నారు. జల జీవన్ మిషన్ కింద 335.75 కోట్ల వ్యయంతో 1,488 పనులు మంజూరు కాగా అందులో 914 పనులు పూర్తయ్యాయి అన్నారు. రూ.1,400 కోట్ల వ్యయంతో చేపట్టిన తీర ప్రాంత మంచినీటి ప్రాజెక్టు ద్వారా 2027 నాటికి 930 నివాసిత ప్రాంతాలకు తాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పాఠశాల మౌలిక సదుపాయాలకల్పనలో జిల్లా రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకును అకాడమిక్ పెరార్మ్‌న్స్‌లో 5 వ ర్యాంకును సాధించిందని జిల్లా కలెక్టర్ నాగరాణి తెలిపారు.

## దర్బరేవులో గ్రామ సభలో విప్ నాయకర్,రామరాజు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** గ్రామీణ సమస్యల పరిష్కారానికి అందరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్, నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని దరరేవు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు త్రాగునీటి సమస్య, సాగునీటి సౌకర్యాలు, రోడ్లు, ఇళ్ల స్థలాల వంటి పలు ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వాటిని పరిశీలించి దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ హామీ ఇచ్చారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చురుకుగా వ్యవహరించాలని,ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని ఆయన సూచించారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్టు మొగళ్ళపు వీరన్న



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** అత్యున్నతమైన వ్యక్తిత్వంతో పాటు, చివరి వరకు కమ్యూనిస్టుగా జీవి ంచి,ఎన్నో దానధర్మాలు చేసి జంగారెడ్డిగూడెం పట్టణానికి పలు ప్రభుత్వ కార్యాలయాలు రావడా నికి దోహదపడ్డ మహోన్నతుడు మొగళ్ళపు వీరన్న అని సిపిఐ మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు,ఎఐటియుసి మం డల కార్యదర్శి కుంచె వసంతరావు కొనియాడారు. వీరన్న జయం తిని పురస్కరించుకుని శుక్రవారం ఏరియా హాస్పిటల్‌లో ఉన్న వీరన్న విగ్రహాన్నికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్‌కు 5 ఎకరాలు,సబ్ స్టేషన్ నిర్మాణానికి 2.5 ఎకరాలు, పేదల ఇళ్ల నిర్మాణానికి 5ఎకరాలు ఇచ్చిన దాత మొగుళ్ళపు వీరన్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ,చల్లాలు,సత్యవతి,కృష్ణవేణి, అనసూయ ,మేరీ,దుర్గారావు, వేముల రాజు పాల్గొన్నారు.

## టిడిపి తోనే ఎస్సీల అభివృద్ధి : మాజీ జెడ్పిటిసి ప్రతాప్



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీతోనే ఎస్సీల అభ్యున్నతి ముడిపడి ఉందని మాజీ జెడ్పిటిసి సభ్యుడు, తెలుగుదేశం పార్టీ నాయకుడు బాలం ప్రతాప్ అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. టిడిపిలో యువత, ఎస్సీలకు ఎప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని ఆయన అన్నారు. తనకు గతంలో ఎంపీపీ, జడ్పిటిసిగా అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించింది అన్నారు. ఇటీవల ప్రకటించిన తెలుగుదేశంపార్టీ జిల్లా కమిటీలో జిల్లా కార్యదర్శిగా తనకు అవకాశం ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఎస్సీలలో ముఖ్యంగా మాదిగ ఉప కులాలకు టిడిపి వల్లే మేలు జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణ సైతం గతంలోనూ, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే జరిగిందన్న విషయం గుర్తించాలన్నారు. తనను పార్టీ జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు పార్టీ అధిష్టానానికి,జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, నరసాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పొత్తూరి రామరాజు, నియోజకవర్గంలోని ఇతర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి అందరినీ కలుపుకుని నిరంతరం కృషి చేస్తానని బాలం ప్రతాప్ తెలిపారు.

# రహదారుల నిర్మాణానికి భూమి పూజ చేసిన విప్ నాయకర్



**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్ :** రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు.శుక్రవారం మండలంలోని రుస్తుంబాధ మండవారి గరువులో 3 కిలోమీటర్లు, మొగల్తూరు నవుడూరు గరువు పాలకమచెరువు 3 కిలోమీటర్లు నాబార్డ్ నిధులు రూ.2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బీటీ రహదారి పనులకు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించేందుకు నాణ్యత ప్రమాణాలతో రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. రహదారి పనుల్లో ఎలాంటి అలసత్వం వహించవద్దని స్పష్టం చేశారు. అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు రుస్తుంభాద సర్పంచ్ బందెల భారతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీమైలాబత్తుల సోనీ,నరసాపురం మొగల్తూరు మండలం ఎంపీడీవోలు నా సరు రెడ్డి,త్రిశూలపాని, జనసేన మండల అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్, మొగల్తూరు సర్పంచ్ పడాల మేరీ, వైస్ సర్పంచ్ యడ్లపల్లి కాశీ అన్నపూర్ణ, వలవల నాని, బందేల రవీంద్ర, గుబ్బల మారాజు, నిప్పులేటి తారకరామారావు, మంద శ్రీనివాస్, కాసా కుమారస్వామి, మీసారపు భాస్కరరావు,మల్లీపూడి చిన్నబాబు, యడ్లపల్లి తాతాజీ, పి.నవరత్నం సుందరబాబు, సెక్రటరీలు, అధికారులు తదితరులతో పాటు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# కాపుల కొడప హైస్కూల్లో స్టార్ ఆఫ్ ద మంత్




**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని వేములదీవి పంచాయతీ కాపులకొడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు హాజరు పెంచి, మంచి ఉత్తీర్ణత తీసుకురావడానికి" వినూత్న కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు చేపట్టారు. పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచేందుకు స్టార్ ఆఫ్ ది మంత్ 'అని ప్రతినెలా ప్రతి విద్యార్థికి, విద్యార్థులకు కావలసిన సామాగ్రిని నోట్ పుస్తకాలు, పెన్స్, షీల్డ్" ఇస్తూ ప్రోత్సహిస్తున్నారు.

ఈ ప్రయోగానికి ప్రధానోపాధ్యాయులు వీరవల్లి నాగేశ్వరరావు రూపకల్పన చేశారు.దీని ద్వారా పిల్లల హాజరు శాతం పెరుగుతుంది. ఇంతే కాకుండా విద్యార్థులకు ప్రత్యేక వసతులు కల్పించి కూర్చుని చదువుకోవడానికి " సిమెంట్ బెంచ్ లు 15 " ఉపాధ్యాయ సిబ్బంది సహకారంతో 50వేల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి,స్కూల్ స్థాయిని పెంచి,పేరు తీసుకు రావడానికి ఈ కార్యక్రమము ఉపయోగపడుతుందని ఉపాధ్యాయుల తీరును అభినందిస్తున్నారు.

స్కూల్ సిబ్బంది చెన్నాప్రగడ చక్రధర రాజు, నాగరాజు, రాంబాబు, ఆలీ,మహిళా ఉపాధ్యాయులు ప్రత్యేకించి ఆర్థిక సహాయం చేస్తూ అభివ ృద్ధికి సహాయపడుతున్నారు.గ్రామ సర్పంచ్ ఒడుగు ఏసు బాబు,మాజీ సర్పంచ్ అడ్డాల శ్రీను,మండల ఉపాధ్యక్షులు ఉంగరాల రమేష్ నాయుడు,తిరుమాని నాగరాజు, ఆర్థికంగా సహాయం చేస్తున్నారు. స్కూల్ విద్యార్థుల కమిటీ ప్రెసిడెంట్ తోట అంజిబాబు తదితరులు సహకారం అందిస్తున్నారు.

# మొగళ్ళపు వీరన్న ఫౌండేషన్ ప్రారంభం






**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మొగళ్ళపు వీరన్న ఫౌండేషన్ సేవా సంస్థ వారు అన్నిటికీ ప్రాధాన్యత ఇవ్వకుండా విద్య వైద్యానికి ప్రాధాన్యత ఇస్తూ రెండిటికి సహకరించాలని డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు అన్నారు.శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఎదురుగా మొగళ్ళపు కుటుంబ సభ్యుల నూతనంగా ఏర్పాటు చేసిన మొగళ్ళపు వీరన్న పౌండేషన్ కార్యాలయాన్ని కరాటం రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.అనంతరం మొగళ్ళపు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలు సమకూర్చటానికి సహకారం అందించాలని సూచించారు.ఈ ఫౌండేషన్ను ప్రారంభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.మరో ముఖ్య అతిథి వైయస్సార్ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాధరావు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి స్వర్గీయ మొగళ్ళపు వీరన్న అందించిన సేవ సహకారాన్ని ఆయన దాతృత్వాన్ని కొనియాడారు. ప్రభుత్వం ద్వారా అందని పథకాలను ప్రజలను ఫౌండేషన్ ద్వారా అందించాలని సూచించారు.టిడిపి సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు ,సీనియర్ జర్నలిస్టు కాసర వెంకటరెడ్డి ప్రసంగించారు. పౌండేషన్ ప్రెసిడెంట్ మొగళ్ళపు వెంకటేశ్వరరావు ఫౌండేషన్ ఎందుకు స్థాపించారు,దాని ఆశయాలను కార్యక్రమాలను వివరించారు.ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాది కోరా నాగేశ్వరరావు,టిడిపి నాయకులు బూరుగుపల్లి సూరిబాబు, షేక్ ముస్తఫా,మానికల వెంకటేశ్వరరావు.ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ మొగళ్ళపు వీరేంద్ర, తదితరులు ప్రసంగించారు. ఫౌండేషన్కు బూరుగుపల్లి కుసుమప్రియ, హేమంత్ స్వర్గీయ సుబ్బారావు పేరున రూ.10,116లు,కోరా నాగేశ్వరరావు 10,116లు,మానికల వెంకటేశ్వర రావు రూ.2వేలు సేవా కార్యక్రమాలకు అందచేశారు. సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్,పెనుమర్తి రామ్ కుమార్,కర్ర శ్రీధర్,అల్లూరి ప్రసాద్,మొగళ్ళపు శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్ బాబు,మొగళ్ళపు వెంకటేశ్వర రావును అభినందించారు.

## పండ్లు పంపిణీ చేసిన నాయకర్ ట్రస్ట్ కన్వీనర్ సునీత



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** నాయకర్ ట్రస్ట్ కన్వీనర్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ సతీమణి బొమ్మిడి సునీతా నాయకర్ శుక్రవారం నర్సాపురం ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేసి,వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.రోగులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సంకరపు వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కొప్పాడ కృష్ణవేణి, సర్పంచ్ బందెల భారతి, రవీంద్ర,ఒడుగు వల్లీ, రోజా, మల్లిపూడి జ్యోతి, కొప్పాడ మీనాక్షి పాల్గొన్నారు. అలాగే జనసేన పార్టీ నాయకులు వలవల నాని,బందెల రవీంద్ర, మల్లాడి బాలు, సంగాని రాజు, బాసిన కోటి నాయకర్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి పెమ్మాడి కిరణ్ తదితరులు హాజరయ్యారు.

## సిఐటియు మహా సభలు జయప్రదం చేయాలి




**ఇరగవరం,మేజర్ న్యూస్ :** సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు జయప్రదం చేయాలని ఇరగవరం మండలం పొదలాడ, ఎర్రయ్య చెరువు గ్రామాల్లో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కామన మునిస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.దీనికి వ్యతిరేకంగా కార్మికులంతా పోరాడాలని పిలుపునిచ్చారు .ఆల్ ఇండియా సిఐటి యు మహాసభ భవిష్యత్తులో కార్మికుల చట్టాల రక్షణ కోసం వివిధ రూపాల్లో ఉద్యమాలను రూపొందిస్తారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతారని మునిస్వామి విమర్శించారు.ఈ నెల 4న జరిగే సిఐటియు ఆల్ ఇండియా మహా సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జుత్తిగ రామాంజనేయులు,పిల్లి కోటేశ్వరరావు ఏ.వెంకటేశ్వరరావు, కే.కనికేశ్వరరావు, కె.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా కృష్ణ ప్రసాద్‌కు అదనపు బాధ్యతలు



**కామవరపుకోట,మేజర్న్యూస్:** జంగారెడ్డిగూడెం ఎంపిడివో కెఆర్ఎస్.కృష్ణప్రసాద్ పూర్తి అదనపు బాధ్యతలతో కామ వరపుకోట ఎంపిడిఓగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంపిడిఓగా పని చేసిన బి.శ్రీనివాసులు గత నెల31వ తేదీన పదవీవిరమణ చేశారు. తనకు త్వరలోనే పదోన్నతి లభించనుందని,తాను ఇక్కడ పనిచేసేది కొద్దికాలమేనని నూతన ఎంపిడిఓ కృష్ణప్రసాద్ తెలిపారు.ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన కృష్ణప్రసాద్కు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# జంతువులను హింసించేలా ఏ ఒక్కరి చర్య ఉండకూడదు




– సంక్రాంతి కోడిపందాలు నిరోధించేందుకు చర్యలు

**భీమవరం,మేజర్ న్యూస్ :** జంతువులను హింసించేలా ఏ ఒక్కరి చర్య ఉండకూడదు, సంక్రాంతి కోడిపందాలను నిరోధించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశం నందు జిల్లా జంతు సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కోడి పందాలు నియంత్రణ, జంతు సంక్షేమం, మానవ జంతు సంబంధాలు, జంతు సంక్షేమ నియమాలు, జంతు సంక్షేమ చట్టాలు, జంతువుల రవాణా నియమాలు, తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం అంటే కోడి పందాలు అనే విపరీత ప్రచారం ఉందని, రాష్ట్ర నలుమూలల నుండి కోళ్ల పందాలు, పేకాట,గ్యాంబ్లింగ్, బెట్టింగ్ లకు వస్తారని వీటిని పూర్తిగా నిరోధించాలన్నారు. భీమవరంలో వినోదాన్ని అందించే సాహసోపేత క్రీడలను ప్రోత్సహించాలన్నారు. సంక్రాంతి సమయంలో కోడి పందాలను పూర్తిగా నిరోధించాలన్నారు. రెవిన్యూ, పోలీస్ శాఖలు ఇందుకు కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవాలన్నారు. కోడికి కట్టే కత్తుల సరఫరా మీద నిగాపెట్టి, గుండాట, పేకాట ఇలాంటి కార్యక్రమాలు జరుగకుండా చూడాలని పోలీస్ శాఖను ఆదేశించారు. కోళ్లకు కత్తులు కట్టి బాధ, హింసకు గురిచేస్తూ వినోదాన్ని పొందడం క్షమార్హం అన్నారు. గ్రామ మండల డివిజన్ స్థాయి లో టీమ్స్ ను ఏర్పాటు చేసి జంతు సంక్షేమము పై అవగాహన కలిపిస్తూ చట్టలను అమలు చేయవలసినదిగా ఆదేశించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చట్ట వ్యతిరేక వినోదానికి ఏపీ గేమింగ్ యాక్ట్ ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కోడి పందాల నిర్వహణపై పోస్టర్లు, బ్యానర్లు ప్రదర్శించడం జరుగుతుందని ఇటువంటి వాటిని ముందుగానే నిరోధించాలని రెవిన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీ శాఖలను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆర్.కోటి లింగరాజు, సహాయ సందాలకులు డా.జి. సత్యనారాయణ, భీమవరం డిఎస్పి రఘువీర్ విష్ణు, ఆర్డీవోలు కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, కతీబ్ కౌసర్ భానో,జిల్లా రవాణా శాఖ అధికారి ఎంవి కృష్ణారావు,జిల్లా విద్యుత్ శాఖ అధికారి పులి ఉష, మున్సిపల్ కమిషనర్ కే రామచంద్ర రెడ్డి, వన్ టౌన్ సిఐ నాగరాజు,సభ్యులు అల్లి అజయ్ కుమార్, దంపన బోయిన మోహన కృష్ణ,మార్కెటింగ్, విద్యాశాఖల అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెంతుకోస్తు చర్చిలో నూతన సంవత్సర వేడుకలు



– పాల్గొన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొట్టు నాగు

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం మండలం ఉప్పరగూడెం గ్రామ పరిధిలో పెంతుకోస్తు చర్చి లో నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర వైఎస్సార్సీపీ నాయకులు కౌన్సిల్ సభ్యులు కొట్టు నాగు పాల్గొన్నారు.

నాగు మాట్లాడుతూ దైవ సన్నిధిలో నన్ను భాగస్వామ్యం చేసి నాకు మీ ఆశీర్వచనాలు అందించినందుకు చర్చి పెద్దలందరికి కృతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నానని,చర్చి అభివృద్ధికి తనవంతుగా తాను 5వేల రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు దండు బోయిన చిన్న గోతియ,రాపాక అప్పారావు,మరపట్ల సుబ్బారావు,కట్టా నాగరాజు,బద్దాని శ్రీనివాసు, కనుపూరి ఉదయభాస్కర్,పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా నాగు అంబేద్కర్ విగ్రహానికి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కమిటీ వారు కొట్టు నాగు ను సత్కరించారు.

# 10,11,12 తేదీల్లో 50 వసంతాల ఎస్వికెపి కళాశాల స్వర్ణోత్సవలు




**పెనుగొండ ,మేజర్ న్యూస్:** ఐదు దశాబ్దాల కిందట ఏర్పాటైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి డాక్టర్ కెవిస్ రాజు ఆర్ట్స్ ,సైన్స్ కళాశాల మరియు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పితాని వెంకన్న జూనియర్ కళాశాలలు స్వర్ణోత్సవ సంబరాలకు ముస్తాబవుతున్నాయి.ఈ నెల 10,11,12 తేదీల్లో స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించేందుకు పూర్వ విద్యార్థులు ,అధ్యాపకులు ,విశ్రాంత అధ్యాపకులు ,ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు ఏర్పాట్లు చేస్తున్నారు.విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 50ఏళ్ల వేడుకలను గుర్తుండిపోయేలా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్వికెపి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు అన్నారు. ప్రస్తుత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు ఇంటర్ ,డిగ్రీ ఎస్వికెపి కళాశాలలో విద్యను అభ్యసించి అదే కళాశాలలో ప్రిన్సిపాల్ గా పని చేస్తుండడం విశేషం. సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో 1974లో ఈ కళాశాలను స్థాపించారని ,1983లో ఆంధ్ర విశ్వ విద్యాలయ పరిధిలో ఎలక్ట్రానిక్స్, 1984లో దేశంలోనే తొలిసారిగా డిగ్రీ స్థాయిలో కంప్యూటర్ సైన్స్ కోర్సులను ప్రారంభించిన తొలి విద్యాసంస్థగా పెనుగొండ కళాశాల నిలిచిందన్నారు. 1993లో పీజీ కోర్సులను ప్రారంభించినట్లు తెలిపారు. స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు ఇంటర్ ప్రిన్సిపాల్ కొల్లి వెంకట రామ సూర్యనారాయణ, డిగ్రీ ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు ఆధ్వర్యంలో అధ్యాపకులతో కమిటీలను ఏర్పాటు చేశారు. విశ్రాంత తెలుగు అధ్యాపకులు,కళాశాల పూర్వ విద్యార్థి అయిన రంకిరెడ్డి రామ్మోహన్ రావు పూర్వ విద్యార్థుల సంఘానికి ప్రెసిడెంట్గా వ్యవహరిస్తూ పూర్వ విద్యార్థుల వివరాలు సేకరించి వారిని సమన్వయం చేస్తున్నారు. పూర్వ విద్యార్థులతో వాట్సాప్ గ్రూప్ లు ఏర్పాటు చేశారు.గత 3నెలలుగా ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు,రంకిరెడ్డి రామ్మోహన్ రావు,అధ్యాపకులు తదితరులు కలిసి స్వర్ణోత్సవాల్ని విజయవంతం చేయడానికి నిర్విరామ కృషి చేస్తున్నారు.ఈ కళాశాలకు ఇతర జిల్లాలనుంచి కూడా విద్యార్థులు వచ్చి విద్యను అభ్యసించడం విశేషం. కళాశాలలో చక్కటి క్రమశిక్షణతో పాటు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునే అధ్యాపకులు ఉండడంతో చుట్టుపక్కల గ్రామాలైన పాలకొల్లు, దొడ్డిపట్ల, రావులపాలెం, ఊబలంక ,వీరవాసరం, తణుకు ,తాడేపల్లిగూడెం, నిడదవోలు, కోడేరు తదితర ప్రాంతాల నుండి విద్యార్థులు కళాశాలకు వచ్చి విద్యను అభ్యసిస్తున్నారు.

# రొయ్యల చెరువులో పనిచేస్తున్న యువకుడి ఆత్మహత్య

**భీమడోలు,మేజర్ న్యూస్:** భీమడోలు మండలం వడ్డీగూడెం గ్రామానికి చెందిన సత్తనపల్లి రవి (33) దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో రొయ్యల చెరువులపై కాపలా పనిచేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం చెరువులో వాడే టాబ్లెట్లు అధిక మొత్తంలో సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం ఏలూరు ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతికి గల కారణాలను దెందులూరు పోలీసులు విచారిస్తున్నారు.

# జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత గుత్తుల నందినీ జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మద్దాడ గణేష్ మాట్లాడుతూ ఆ రోజుల్లో సమాజంలో మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయులుగా ఎదిగిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే.ఈమె జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామనీ.ఈమె గొప్ప సంఘసంస్కర్త. హరిజన విద్యకు కృషి చేసిన జ్యోతిరావు పూలే సతీమణి, ఆయన ఆదర్శంగా తీసుకుని మహిళలకు పురుషులతో సమానంగా విద్యా అవకాశాలు కల్పించడానికి కృషి చేశారని, మొట్టమొదటిగా స్త్రీల కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేశారని,పూలే జీవితం సమాజ సేవలో ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తుచేసే ఆదర్శమని విద్యార్థులు వివరించారు.అనంతరం జ్ఞాపికతో పాఠశాలలో పనిచేయుచున్న నందిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్. పాలకొల్లు పట్టణ మహిళా అధ్యక్షురాలు నాగులకొండ మంగాదేవి. జిల్లా కార్మిక విభాగ అధ్యక్షులు శిడగం రవి శేఖర్. నియోజకవర్గ అధ్యక్షులు పొన్నమండ ముత్యాలరావు. ఉపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు.మధుసూదన్ రెడ్డి.లీల కుమారి పాల్గొన్నారు,

# దళితులపై జరిగితే సమగ్ర విచారణ జరిపిస్తా : జవహర్



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో దళితులకు ఏమైనా అన్యాయాలు,అవమానాలు, హింసలు జరిగిన తన దృష్టికి వస్తే వాటిపై సమగ్ర విచారణ జరిపించి వారికి న్యాయం చేస్తానని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్ అన్నారు.స్థానిక సీనియర్ టిడిపి నాయకులు పెనుమర్తి రామ్ కుమార్ ఇంటికి శుక్రవారం జవహర్ విచ్చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను ఇక్కడికి ప్రైవేటు కార్యక్రమానికి వచ్చానని, అధికార పర్యటనకు రాలేదని తెలిపారు. పెనుమర్తి రామ్ కుమార్ జవహర్ కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ ముస్తఫా, కొండ్రెడ్డి కిషోర్,పరిమి సత్తిపండు ,గన్నమని సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ రత్న అవార్డుకి భవాని ఎంపిక



**మండవల్లి /క్రైకలూరు,మేజర్ న్యూస్ :** మండవల్లి మండలం చిన్న అగ్రహారంకి చెందిన కిలాడి శ్రీనివాస రావు (లేట్), జ్యోతిల కుమార్తె అయిన భవాని ప్రయివేటు స్కూల్లో గత 16 సంవత్సరాలుగా హిందీ టీచర్‌గా సేవలు అందిస్తు మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

విద్యారంగానికి ,సమాజానికి చేస్తున్న సేవలను మథర్ థెరీసా సేవాసంస్థ, మరియు సావిత్రిబాయి పూలే మేమోరియల్ ఆర్గనైజేషన్ వారు గుర్తించి రాష్ట్ర స్థాయిలో గురు బ్రహ్మ అవార్డు జాతీయ స్థాయిలో ఉపాధ్యాయ రత్న అవార్డు ఆదివారం విజయవాడ, గాంధీనగర్‌లో జరిగే సన్మాన సభలో గిన్నీస్ బుక్ వరల్డ్ రికార్డ్ ప్రొఫెసర్ డాక్టర్ రూతు మేరి,70 అవార్డు గ్రహీత ప్రొఫెసర్ డాక్టర్ న్యూటన్ పండు, సావిత్రిబాయి పూలే మేమోరియల్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్,ఫౌండర్ క్రిష్ణా మూర్తి ఒకేసారి 2 అవార్డులు అందుకోనున్నారు, ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ అభిమానం అయిన, అవార్డులు అయిన కోనుక్కుంటేరావని మనం చేసే పని లో కష్టపడితే, నమ్మకంగా ఉంటే భగవంతుడు మనకి గుర్తింపు తేస్తారని, ఒకరికి మంచి చేస్తే భగవంతుడు మనకు తోడుగా ఉంటారని, అందరిలా నాజీవితం పూలపాన్పుకాదని, చిన్నప్పటి నుంచి కష్టాలు,కన్నీళ్లతో, నాకు నేనే అన్ని అయి స్వయంకృషితో,నేను నమ్మిన నా యేసయ్య సహాయంతో ఈరోజు రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో అవార్డు తీసుకునే స్థాయికి రావటం చాలా సంతోషంగా ఉందన్నారు.భవానీకి ఉపాధ్యాయులు బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

# దేశం కార్యాలయంలో వినతులు స్వీకరించిన రామరాజు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** స్థానికతెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలోప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక శు క్రవారం నిర్వహించారు.ఈ వేదిక ద్వారా నియోజకవర్గానికి చెందిన ప్రజలు,పార్టీ కార్యకర్తల నుండి ఇళ్ల స్థలాలు పెన్షన్లు, రోడ్లు, డ్రైనేజీలు, ఇంకా తదితర సమస్యలపై వినతులు, ఫిర్యాదులు, అభ్యర్థనలు స్వీకరించారు.ప్రతి సమస్యను పరిశీలించి, వాటికి తగిన పరిష్కారం దిశగా సంబంధిత అధికారులతో వెంటనే సంప్రదింపులు జరిపి, ప్రతి సమస్య పరిష్కారానికి కార్యాచరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు,జిల్లా అధికార ప్రతినిధి డా. శిరిగినిడి రాజ్యలక్ష్మి,గుడాల సునీత, పాల భవాని, సంకు భాస్కర్ నాయుడు, పట్నాల జగన్మోహన్, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ,జట్ల నాగేశ్వరరావు,నాగిడి రాంబాబు,నాట్ల నరేష్, జక్కం కాశి, సాకేటి రమణ, తమరపు వెంకటేశ్వర్లు, పడాల సత్యనారాయణ,శోభన్ రావు బొమ్మిడి అర్జునరావు, నరసాపురం నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు తాళ్లగోకవరం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**పెదవేగి,మేజర్ న్యూస్ :** పెదవేగి సెక్షన్ పరిధిలోని 33/11 కెవి వేగివాడ సబ్–స్టేషన్, తాళ్ల గోకవరం సబ్–స్టేషన్ పరిధిలో ఆర్‌డిఎస్‌ఎస్ పథకం పనుల నిమిత్తం,చెట్లు నరకు పనుల నిమిత్తం ఈనెల 3వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయు బడునని ఆంధ్రప్రదేశ్ తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏలూరు ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.ఎం అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

కనుక ఆ పరిధిలో గ్రామ ప్రజలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగు నను, కావున రైతు సోదరులు గమనించి సహకరించవలసినదిగా కోరారు.గృహవి నియోగదారులకి ,వ్యాపారులకు అసౌకర్యం కలగదన్నారు.

# పురుషోత్తపట్నం గ్రామంలో ఘనంగా భద్రాద్రి రామయ్యకు రాపత్తు సేవ

**ఎటపాక, మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామివారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పోలవరం జిల్లా, ఎటపాక మండలం, పురుషోత్తపట్నం గ్రామంలో సీతారామచంద్ర స్వామివారిని మంగళ వాయిద్యాలతో, కోలాటాల బృందంతో రంగవల్లికల మధ్య స్వామివారిని గొప్ప ఊరేగింపుగా తీసుకువచ్చి పురుషోత్తపట్నం గ్రామం లోని రామాలయంలో ఘనంగా రాపత్తు సేవా కార్యక్రమాలు నిర్వహి ంచడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నపిల్లలచే కూచిపూడి, కథాకేళి, భరతనాట్యం, కోలాటం నిర్వహించడం జరిగింది. భక్తులు గ్రామస్తులు అందరూ కలిసి 200 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి రాపత్తు సేవను తిలకించి తీర్థ ప్రసా దాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుందూరు రామిరెడ్డి, అర్రిమల్ల రామచంద్రరావు, ఆకుల శ్రీనివాస్, గుండాల ఎంపీటీసీ



గొంగడి వెంకటరామిరెడ్డి, విజ్జిగిరి రవితేజ, పుట్టి శ్రీనివాస్, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, దుద్దుకూరు శ్రీనివాసరావు, సారెడ్డి ఏడుకొండలు రెడ్డి, అన్నెం జై చంద్ర రెడ్డి, పుట్టి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ హెచ్‌పిలు, హెల్త్ అసిస్టెంట్‌ల సంయుక్త సమావేశం



**పాలకోడేరు,మేజర్ న్యూస్ :** శుక్రవారం డ్రై డే కార్యక్రమం లో భాగంగా శృంగవృక్షం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నందు శృంగవృక్షం 1,2,3 కేంద్రంల ఎంఎల్ హెచ్‌పిలు, హెల్త్ అసిస్టెంట్‌లు, ఏ ఎన్ ఎంఆశా వర్కర్‌ల సంయుక్త సమావేశం శృంగవృక్షం 1 కేంద్రం నందు భీమవరంసబ్ యూనిట్ ఆఫీసర్ ఏ ఎస్ ఎస్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యంగా నూతన సంవత్సరంలో ప్రతి హెల్త్ ప్రొవైడర్ తమ పరిధిలో వచ్చిన జ్వరం కేసెస్ఎం వన్ రిజిస్టర్ లో నమోదు చేసి ఐ హెచ్ ఐ పి పోర్టల్ నందు ఎస్ ఫారంలో ఆన్ లైన్ చేయాలని, జ్వరం కేసెస్ కు తప్పనిసరి గా రక్త పరీక్షలు చేసి వెంటనే చికిత్స చేసి వ్యాధి నిర్ధారణ అయిన కేసెస్ ప్రాథమిక కేంద్రంకి సమాచారం వెంటనే ఇవ్వాలి అని, డెంగ్యూ వ్యాధి ని చిన్న చిన్న చర్యలు ద్వారా నివారణ చేయవచ్చు అని ముఖ్యం గా ఎడిస్ ఈజిప్ట్ దోమ ఇంటి పరిసరాలల లో మంచి నీరులో వృద్ధి చెందుతుంది అని నీటి నిల్వ ఉంచు డ్రమ్స్ మీద బిగుతుగా ఉన్న మూతలు పెట్టాలి అని ఇంటి పై న ఉన్న వాటర్ ట్యాంక్‌కి మూతలు ఉండాలి అని ఇంటి కిటికీ లకు గుమ్మాలకు మెస్ తప్పనిసరిగా వేయాలి అని ప్లాస్టిక్ కంటైనర్లు,కొబ్బరి చిప్పలు లేకుండా పరిసరాల శుభ్రం చేసుకోవాలి అని ఎటువంటి జ్వరం అయినా ఆరోగ్య సిబ్బంది ని సంప్రదించే విధంగా ప్రజలకి అవగాహన కల్పించాలి అని తెలిపారు. తరవాత గ్రామంలో శుక్రవారం డ్రై డే గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరవాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ వో కొల్లి ప్రసాద్ ఎంఎల్పీ హ్ ఈహెచ్ ఓ లు ఏం.కనక దుర్గ ఎం దివ్య లక్ష్మీ, ఆరోగ్య కార్యకర్తలు శ్రీ యాళ్ల మోహన్, బి.రమేష్ వర్మ, గంగా భవాని, శ్రావణి, దుర్గ, సంధ్య రాణి,ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

## జల వనరుల శాఖ ఏఈఈల డైరీ ఆవిష్కరణ



**ఏలూరు, మేజర్ న్యూస్:** జల వనరుల శాఖ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు కార్యాలయంలో శు క్రవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా అసోసియేషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఏఓఇ) ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గౌరవ సలహాదారులు , ఎస్ఈ దేవ ప్రకాష్, ఏఓఇ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఎన్జీవో సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు చోడగిరి శ్రీనివాసరావు, ఏఓఈ జిల్లా వైస్ ప్రెసిడెంట్, డీఎస్ఇ ధనుంజయులు, విశ్రాంత ఎస్ఇ కే.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ డైరీని సకాలంలో ఆవిష్కరింపజేసిన ఏఈఈల అసోసియేషన్ లీడర్లను అభినందిం చారు.జలమే కదా విశ్వానికి జీవం ,కన్నీటి చెమ్మతో సర్ ఆర్థర్ కాటనికి నీరాజనాలు అనే కవితలను వ్రాసినందుకు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అజహార్ అలీ ఖాన్ మొహమ్మద్, పంజా కిషోర్ లను ముఖ్య అతిథులు అభినందించారు.అసోసియేషన్ నాయకులు చైతన్య వర్మ,ఉష, మిధిలేష్, నాగవల్లేశ్వరి, మాధవ రావు, ప్రిసిల్లా, రవి కుమార్, స్వాతి పాల్గొని మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరులకు అసోసియేషన్ నిరంతరం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు.

## 7వ మైనర్ ఇరిగేషన్, 2వ వాటర్ బాడిస్ గణన వారంలోపు పూర్తి చేయాలి

– సిపిఒ వాసుదేవరావు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ ఆధీనములో నిర్వహించబడుతున్న 7వ మైనర్ ఇరిగేషన్ మరియు 2వ వాటర్ బాడిస్ గణనను 2023–24 సంవత్సరము ప్రాతిపదికన తీసుకొని వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లా అర్థ గణాంక అధికారి (సిపిఓ) వాసుదేవరావు జిల్లాలోని గణాంక అధికారులను ఆదేశించారు. స్థానిక సిపిఓ కార్యాలయంలో శు క్రవారం జిల్లాలోని అందరు డివిజినల్, ఉప, మండల గణాంక అధికారులతో సిపిఓ వసుదేవరావు 2వ వాటర్ బాడిస్ గణనపై సమీక్షించారు.

ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ వాటర్ బాడిస్ గణన 99శాతం పూర్తయిందని, కేవలము కొన్ని మండలములలో ఈ గణన వెనుకబడి ఉండటము వలన పెదవేగి,వేలేరుపాడు మరియు కుక్కునూరు మండలాలలో బాగా వెనుకబడి ఉన్నందున ఈ గణన యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని, ఇప్పటికే సంబంధించిన రెవిన్యూ డివిజినల్ అధికార్ల ద్వారా సంబంధిత మండల తహసీల్దారులకు ఆదేశాలు జారీ చేయసామన్నారు.

మైనర్ ఇరిగేషన్ ప్రకారము 64,699 భూగతో వనరులు ఉండగా,ఇప్పటికే 61,490 పూర్తిచేసెని,2119 ఉపరితల నీటి పారుదల వనరులు (చెరువులు) ఉండగా, 1092 పూర్తి చేసారని,వాటర్ బాడీస్ 1వ గణన ప్రకారం 19,092 వనరులు ఉండగా, '22,519'వనరులు గణన పూర్తి చేయడము జరిగిందనిసిపిఓ వాసు దేవరావు తెలియజేసారు. సమావేశంలో డివిజినల్,ఉప, మండల గణాంక అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలరాజు



జీలుగుమిల్లి, మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జీలుగుమిల్లి మండలం పి.అంకంపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన సదస్సులో శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. భూమి హక్కులకు సంబంధించిన పూర్తి స్పష్టత కల్పించడం కోసం పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఎంతో ఉపయోగకరమని,వీటి ద్వారా బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు సులభంగా అందుతాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో వ్యక్తిగత ప్రయోజనాల కోసం రైతుల పాసుపుస్తకాల్లో రాజకీయ ప్రచారాన్ని ప్రవేశపెట్టి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అటువంటి విధానాలకు స్వస్తి పలికి, రాజముద్రతో అధికారికంగా ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందించే చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతులు, రైతు కూలీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,సొసైటీ ప్రెసిడెంట్ సరిపల్లి సత్యనారాయణ రాజు,ఎంపీటీసీ నాలి శ్రీనివాస్,సర్పంచ్ బుద్దా జగ్గారావు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు సంకుల రామకృష్ణ,తహసిల్దార్ ఉదయ్ భాస్కర్,వీఆర్వో జగదీశ్వరి,పంచాయతీ అధికారులు,కూటమి నాయకులు గూడెల్లి లక్ష్మీనారాయణ, సాంబ, టిడిపి బీసీ సెల్ మండలఅధ్యక్షులు తోట బాలు,కోలా మధు,బండారు అనిల్, సిరిబత్తుల మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు కనకాద్రిపురం పంచాయతీ ఏర్పాటుకు ప్రతిపాదనలు




**- ఎమ్మెల్యే బాలరాజు సిఫార్సుతో వేగవంతమైన ప్రకియ**

**- మండలంలో కొత్తగా 4 పంచాయతీల ఏర్పాటుకు చర్యలు**

కొయ్యలగూడెం,మేజర్ న్యూస్: మండలంలోని కుంతలగూడెం పంచాయతీని విభజించి, కొత్తగా కనకాద్రిపురం (అరిపాటిదిబ్బలు) గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేసారు. కుంతలగూడెం పంచాయతీలో భాగంగా ఉన్న కనకాద్రిపురంలోనే గ్రామపంచాయతీ భవనం నిర్మించాలన్న తమ పట్టుదలను దక్కించుకోలేకపోయిన కనకాద్రిపురం వాసులు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుకు మార్గం సుగమనం చేసుకున్నారు.గత నెల 28న కుంతలగూడెంలో పంచాయతీ కార్యాలయ శంకుస్థాపన తరువాత కనకాద్రిపురం గ్రామస్థులు అలుపెరగకుండా ప్రయత్నించారు.ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వారి పట్టుదలను అర్థం చేసుకుని, ఆ గ్రామాన్ని కుంతలగూడెం నుంచి విభజించి, కొత్తగా పంచాయతీ ఏర్పాటుకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాలని సిఫార్సు చేస్తూ అధికారులను ఆదేశించారు. గత 4 రోజులుగా మండల స్థాయి అధికారులు ఎంపీడీఓ, తాహశీల్దార్, పంచాయతీల విస్తరణాధికారి (ఈఓపీఆర్డీ) పంచాయతీ కార్యదర్శి విభజనకు గల అంశాలను పరిశీలించి, ప్రతిపాదనలు రూపొందించారు. శుక్రవారం మండలస్థాయి అధికారులు ఏలూరు డీపీఓ కార్యాలయంకు తీసుకువెళ్ళి అందజేశారు. పంచాయతీ గ్రామమైన కుంతలగూడెం కనకాద్రిపురానికి 5 కి.మీకు పైగా (7 కి.మీ) దూరం ఉండటం, తాజా అంచనాల బట్టి కనకాద్రిపురం జనాభా 600 పైగా చేరుతుండటంతో ఇక్కడ నుంచి వివిధ పథకాల లబ్ధిదారులు, వృద్ధులు కుంతలగూడెం వెళ్ళడానికి వ్యయప్రయాసలు ఎదుర్కొంటారని అధికారులు భావించారు. మండలంలో ఇప్పటి వరకూ 16 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. తాజా జనాభా అంచనాల ప్రకారం కొత్తగా గ్రామాలను విభజించి,3 కొత్త పంచాయతీల ఏర్పాటుకు మండల స్థాయి అధికారులు ప్రతిపాదనలను గతంలోనే పంపిచారు. సరిపల్లి పంచాయతీలోని మైదానప్రాంత గిరిజన గ్రామాలైన వంకబొత్తప్పగూడెం, మర్రిగూడెం గ్రామాలు కలిపి వంకబొత్తప్పగూడెం కేంద్రంగా ఒక పంచాయతీని ఏర్పాటు చేయడానికి విజ్ఞప్తులు అందాయి. అలాగే దిప్పకాయలపాడు పంచాయతీలోని మైదాన ప్రాంతం గిరిజన గ్రామాలైన కిచ్చప్పగూడెం, బిల్లిమిల్లి, తంగెళ్ళగూడెంలను కలిపి కిచ్చప్పగూడెం పంచాయతీని ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు వెళ్ళాయి.రాజవరం పంచాయతీలోని గంగవరం, మంగపతిదేవిపాలెం శివారు గ్రామాలను విభజించి గంగవరం కేంద్రంగా కొత్త పంచాయతీ ఏర్పాటుకు ప్రతిపాదించారు. ఇప్పుడు కొత్తగా కనకాద్రిపురం పంచాయతీ కూడా ఆ జాబితాలో చేరటంతో మొత్తం 4 కొత్త పంచాయతీలు ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు పంపారు. కాగా 2020లో గవరవరం పంచాయతీ నుండి చొప్పరామన్నగూడెం గ్రామాన్ని విభజించడానికి చేపట్టిన చర్యలు గవరవరం గ్రామస్థులు హైకోర్టును ఆశ్రయించడంతో ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఆ ప్రతిపాదన నిలిచిపోయింది. ఫలితంగా ఆ పంచాయతీకి ఎన్నికలు జరగలేదు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన




ఏలూరు,మేజర్ న్యూస్ : సమాచార హక్కు చట్టము అమలులోకి వచ్చి 20 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా ఈ చట్టం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సమాచారహక్కు చట్టము అప్పీలేట్ అధారిటి ,జిల్లా అటవీ శాఖాధికారి,పి.వి. సందీప్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారి కార్యాలయ పరిధిలో ఉన్న పౌర సమాచార అధికారులతో,సిబ్బందితో సమావేశమై సమాచార హక్కుచట్టం గురించి వివరించి పలు సూచనలు చేశారు. సమాచార హక్కుచట్టం వార్షికోత్సవాలలో భాగంగా ప్రజలకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం సమాచారహక్కు చట్టం అనంతరం అవగాహన ర్యాలి అమీనాపేట, ఏలూరు పరిధిలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంకు ప్రజలు,సిబ్బంది పౌరసమాచార అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో 4వ విడత భూ సర్వే ప్రారంభం





భీమడోలు,మేజర్న్యూస్: భీమడోలు మండలంలో 4వ విడత భూ సర్వే కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని,ఏలూరు డివిజన్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రమణారావు తెలిపారు. దీనిలో భాగంగా భీమడోలు గ్రామంలో కొనసాగుతున్న సర్వే పనులను శుక్రవారం అయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమడోలు గ్రామంలో 4990.66 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయన్నారు. సర్వే కోసం వీటిని 14 బ్లాక్ లుగా విభజించినట్టు తెలిపారు. సర్వే కార్యక్రమం కోసం ఐదు టీములు ఏర్పాటు చేసినట్టు ఆయన వివరించారు. కార్యక్రమంలో రీసర్వే సర్వేయర్ కామేష్, మండల సర్వేయర్ ధర్మారావు తో పాటు, గ్రామ రెవెన్యూ అధికారులు వినయ్ ,ప్రతాప్ పాల్గొన్నారు.

## నేడు సావిత్రిబాయి పూలె జయంతి కార్యక్రమం

ఏలూరు,మేజర్ న్యూస్ : చదువుల తల్లి భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఈ నెల 3వ తేదీ ఉదయం 10 గంటలకు ఏలూరు ఆర్ఆర్ పేటలోని బీసీ సబ్ ప్లాన్ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన పోరాట వేదిక ఆధ్వర్యంలో జరుగుతుంది.

పోరాట సాధన వేదిక కార్యాలయం వద్ద నిర్వహిస్తామని వేదిక జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు,కో - కన్వీనర్ ఆగొల్ల వెంకట కృష్ణారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కనుక ఏలూరు నగర పరిసర ప్రాంతాలలోని బిసి సంఘాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## సైబర్ నేరాలు,బాల్య వివాహాలపై అవగాహన



భీమడోలు,మేజర్ న్యూస్ : విద్యార్థులు సోషల్ మీడియా సేవలను సమాచార సేకరణకు, జనార్జనకు వినియోగించాలని,భీమడోలు ఎస్సై షేక్ మదీనా భాషా కోరారు. పూళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భువనేశ్వర రావు అధ్యక్షతన ఎస్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం డయల్ 112,పోక్సో చట్టం, సోషల్ మీడియా వినియోగం, సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు,వివరాలు పోస్ట్ చేసి ఇబ్బందులు ఎదుర్కోవద్దని హితవు పలికారు. వివాహాలు చట్ట విరుద్ధమని,ఈ తరహా సంఘటనలో తమ ప్రాంతంలో చోటు చేసుకుంటే పోలీసులకు గాని,1098, చైల్డ్ హెల్ప్ లైన్ గాని సమాచారం ఇవ్వాలని, తెలియజేసిన వారి వివరాలు రహస్యంగా ఉంటాయని తెలిపారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ ,వేధింపులు,ఆన్ లైన్ మోసాలు వల్ల కలిగే ఇబ్బందులు,నష్టాలు, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనే తీరు, నిరోధానికి తీసుకోవలసిన చర్యలు, పోలీసు సహకారం గురించి తెలియజేశారు.

పోక్సో చట్టం ప్రాముఖ్యత తెలియజేయడంతో పాటు బాలికలపై లైంగిక వేధింపులు,దాడులు వాటిని అదుపు చేయటం వంటి అంశాల గురించి వివరించారు.కార్యక్రమంలో ఎ.ఎస్.ఐ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.